


నేటి దినపత్రిక

# సూర్య

అన్నమయ్య

www.suryaa.com

శనివారం | 23 ఆగష్టు 2025

పేజీలు 8






# ది లీడర్





## ◆ పార్టీ కోసం కార్యకర్తల కోసం ఎందాకైనా
## ◆ రాజంపేట రారాజుకు బ్రహ్మరథం...
## ◆ అడుగడుగునా నీరాజనం... పోటెత్తిన జనసంద్రం
## ◆ మా రాజు కి అభిమానాన్ని చాటిన తెలుగు తమ్ముళ్లు
## ◆ రోడ్ షో లో పొంగిన అభిమానం
## ◆ అభిమాన సంద్రంలో తడిసి ముద్దయిన చమర్తి జగన్ మోహన్ రాజు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అభిమానం పొంగితే అది సముద్రం అవుతుంది. అదే అభిమానం లోపల ఉంచుకుని సమయం చూసి ఒకరిపై ఒకే మారు పోటెత్తితే అది ఎలా ఉంటుందో శుక్రవారం నాడు రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులై రాజంపేట నియోజకవర్గం లో అడుగుపెట్టిన చమర్తి జగన్మోహన్ రాజు పై టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు అభిమానులు, ప్రజలు చూపించిన అభిమానం చూస్తే ఇట్టే అర్థమవుతుంది. ఇన్నాళ్లు సైలెంట్ గా ఎన్ని విమర్శలు వచ్చినా, ఎన్ని అవమానాలు ఎదురైనా, ఎంతమంది హేళన చేసిన తన లక్ష్యం కోసం తనను నమ్ముకున్న వారి కోసం తనకు అవకాశం ఇచ్చిన పార్టీ కోసం భరించిన చమర్తి జగన్ మోహన్ రాజు నేడు సరైన అవకాశం లభించడంతో తానేంటో , తన బలం ఏంటో, తన బలగం ఏంటో ఒక్క రోజులో నిరూపించుకున్నారనీ పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. దీనికి తోడు రాజంపేట నియోజకవర్గం నుంచి మహానాడు ను విజయవంతం చేయడంలోనూ, ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టడంలోనూ, ఇటీవల జరిగిన ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లోనూ పార్టీ ఆదేశాలే శిరోధార్యంగా పనిచేస్తూ అది ఎంత కష్టమైనా ఎంత నష్టమైనా నెరవేర్చేందుకు ఏ సమయములో అయినా నేనున్నానంటూ ముందుకు వచ్చే మారాజు చమర్తి జగన్మోహన్ రాజుకు రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జిగా అవకాశం ఇవ్వడం పట్ల సరైనోడుకి

మిగతా 8లో





## పేద ప్రజల కొరకే ఉచిత వైద్య శిబిరం...

డాక్టర్ పూల తారక రామ్




**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలో శ్రీ వెంకట పద్మావతి ఆసుపత్రి వద్ద డాక్టర్ పూల తారక రామ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరానికి స్థానిక ప్రజలు విశేష స్పందన లభించింది. ఆరోగ్యంపై అవగాహన పెంచే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఎముకుల పట్టత్వ పరీక్షలు ఎముకలు బలహీనంగా, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, షుగర్, థైరాయిడ్ ఉన్నవారికి సుమారుగా 110 మందికి పైగా ఉచిత రక్త పరీక్షలు చేసి అనంతరం వారికి అవసరమైన మందు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పూల తారక రామ్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య దృష్టితో ఉచిత వైద్య శిబిరమున ఏర్పాటు చేశామని ఇది ప్రజాసేవగా భావించవచ్చని ప్రతి ఒక్కరూ ఆరోగ్య రిత్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,మన పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందని అనారోగ్యానికి గురవకుండా సకాలంలో తగిన చర్యలు తీసుకొని ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది మంజునాథ్ ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి/ఎయిడ్స్ టీబీ పై అవగాహన...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ కవిత, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్ మరియు క్షయవ్యాధి పై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి, వాటి వ్యాప్తిని, చికిత్సను, నివారణ పద్ధతులను వివరించాలి, సామాజిక కళంకాన్ని తగ్గించాలి. దీని కోసం పాఠశాలలు, కళాశాలల్లో రెడ్ రిబ్బన్ క్లబ్‌లు ఏర్పాటు చేసి, పెయింటింగ్ పోటీలు, క్విజ్‌లు, పోస్టర్ మేకింగ్ వంటి కార్యకలాపాలు నిర్వహించవచ్చు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం ఎన్ ఎస్ ఎస్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, రక్తదానం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్వేత, కళాశాల సిబ్బంది శివరామయ్య, అల్తాఫ్ భాను, నోములమ్మ, రాజేందర్ రెడ్డి, కృష్ణప్ప, అమరావతి, రేష్మ, నాగ మోహన్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు క్రమశిక్షణతో మెదగాలి

తహశీల్దార్ శ్రీనివాసులు

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** నేటి సమాజానికి మీరే రోల్ మోడల్ గా నిలవాలి తల్లీ అంటూ తాసీల్దార్ శ్రీనివాసులు బాలికలను ప్రశంసించారు. శుక్రవారం ఆయన తంబళ్లపల్లె జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణ, విద్యా విధానం, బాలికలతో ముచ్చటిస్తూ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నిర్వహణ, అధ్యాపకుల విద్యా బోధన పై ఆరాతీసి సానుకూల సమాధానము రావడంతో అధ్యాపక బృందం, కుకింగ్ కమిటీ సభ్యులను ప్రశంసించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతో బాటు తల్లిదండ్రులు ,గురువులను గౌరవించి ఉన్నత శిఖరాలకు చేరి తద్వారా సమాజ సేవతో ఆదర్శవంతులుగా నిలవాలని సూచించారు. ఆయన వెంట హెడ్మాస్టర్ శ్రీనివాసులు, స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్, వీఆర్వోలు నాగరాజు, వెంకటరమణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# తూతూ మంత్రంగా విద్యుత్ అదాలత్

కనపడని రైతులు విద్యుత్ వినియోగదారులు ఖాళీ కుర్చీల దర్శనం



**చిట్వేలి, మేజర్‌న్యూస్** : ప్రత్యేక విద్యుత్ అదాలత్ అంటూ ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సమస్త విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చిట్వేల్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అదాలకు ముఖ్య అతిథులుగా వి, శ్రీనివాస ఆంజనేయ మూర్తి రిటైర్డ్ జడ్జి, జి మధు కుమార్, రాజంపేట విద్యుత్ శాఖ ఈఈ రాజశేఖర్ రెడ్డి, బ్రహ్మయ్య, విజయ లక్ష్మి, మూడు మండలాల ఏఈలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. చిట్వేలి మండలంలో విద్యుత్ శాఖలో పేరుకుపోయిన విద్యుత్ సమస్యలు ఎన్నో ఉన్న ఆ వినియోగదారులకు ప్రత్యేక విద్యుత్ అదాల జరుగుతుందన్న విషయాన్ని తెలియపరచడంలో స్థానిక అధికారి విఫలమయ్యారు. పూర్తిస్థాయిలో సమస్యలు బయటకు వస్తే ఎక్కడతానుచేసిన వినియోగదారులకు సమాచారం అందించడంలో విఫలమయ్యారని సమాచారం. చిట్వేలి సబ్‌స్టేషన్ సాంకేతిక లోపాలు ఉన్న ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే విధానంలో కూడా ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. చిట్వేలి లో సుమారు 4వేల కుటుంబాలు ఉండవచ్చు ఉన్నది ఒకే లైన్మెన్ దీనిపై చొరవ చూపాలని సబ్ స్టేషన్ లో ఉన్న సాంకేతిక లోపాలను సద్ది చేయాలని ప్రత్యేక విద్యుత్ అదాలత్ దృష్టికి కొందరు వినియోగదారులు తీసుకువెళ్లారు. మండలంలో జరుగుతున్న విషయాలపై కొందరు అక్కడికి వచ్చిన అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కూడా ప్రయత్నంచేశారు. వెన్న ఉన్నత స్థాయి అధికారులు వీటిని పరిష్కరించే దిశగా కూడా ముందుకు వెళదామని వినియోగదారులకు తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు కొందరికి ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ద్వారాఅప్పటికప్పుడేకొన్ని పరిష్కరించారు. స్థానిక అధికారి పట్ల వచ్చిన అధికారులు పరిశీలించి ఉన్నత స్థాయి అధికారుల దృష్టి కూడా ఈయన పని తీరును తెలియజేస్తామని పలువురు వినియోగదారులకు తెలిపినట్లు సమాచారం. మూడు మండలాలకు సంబంధించిన ఇంతటి చక్కని సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేస్తే పట్టుమని పదిమంది కూడా లేకపోవడం పలు రకాల అనుమానాలు వ్యక్తమయ్యాయి. కనీసం రాజ్యాంగంలోనాలుగోస్తంభంగా పిలవబడే ఫ్రెంట్ అండ్ ఎలక్ట్రానిక్ వారికి కూడా తెలియజేయకపోవడం మీడియాకు ఎందుకు తెలియచేయలేదు వారికే తెలియాలని అక్కడ చూసిన విధానాన్ని బట్టి వినియోగదారులు మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడి, మండల ఏఈలు, సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజుకు జన స్వాగతం

మండలటీడీపీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్, దశరథ రామానాయుడు ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం



**సిద్ధవటం మేజర్ న్యూస్** : సిద్ధవటం మండలం. మండలంలోని దశరథ రామానాయుడు పెట్రోల్ బంకువద్దశుక్రవారంఉదయం రాజంపేట అసెంబ్లీ టిడిపిఇన్చార్జిగానియమితులైనతర్వాత మొట్టమొదటి సారి అసెంబ్లీ నియోజకవర్గంలో అడుగుపెడుతున్న చమర్తి జగన్మోహన్ రాజుకు సిద్ధవటం టిడిపినాయకులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారుమహిళలుహారతులుపట్టారు బాణాసంచా లు పేలుస్తూ పూలు చల్లుతూ డప్పు వాయిద్యాల మధ్య పెట్రోల్ బంకు నుండి నడక మార్గంగా ఎగో పేట బ్రిడ్జివరకుసాగినయాత్రలో భారీ నుండిఅతి భారీగానాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మండల నాయకులు కార్యకర్తలు మహిళలు వీరాభిమానులు పాల్గొన్నారు





# హైకోర్టు ఉత్తర్వులను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

– తహశీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి,సిఐ కళా వెంకట్రమణ స్పష్టం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మండలంలోనిఅంకిశెట్టిపల్లె పంచాయతీ,బుద్ధుని కొండలో 23వ తేదీన ఎలాంటి కార్యక్రమాలకు హైకోర్టు అనుమతి ఇవ్వలేదని తహశీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డి,సిఐకళా వెంకట్రమణలు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు తహశీల్దారు,సీఐలు మాట్లాడుతూ మండలంలోని అంకిశెట్టిపల్లి పంచాయతీ, నల్లగుట్టలో మదనపల్లెకి చెందిన బాస్ నేతలు బుద్ధిని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని,బుద్ధుని కొండఅనినామకరణంచేసుకున్నారన్నారు. అయితే అక్కడ నెలన్నర క్రితం బుద్ధిని తల ధ్వంసం కావడంతో విఆర్‌ఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,అనంతరం కేసును కూడా ఛేదించడం జరిగిందన్నారు. అయితే బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వాహకులు దీనిపైన అతిగా స్పందించి నిరసనలు,దీక్షలు చేపట్టార న్నారు. నల్లగుట్టలో 23న బుద్ధిని నూతన విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టిస్తామని సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేశారన్నారు. ఈ మేరకు అనుమతి కోరుతూ హైకోర్టుకూడాఆశ్రయించారని, పరిశీలించన కోర్టు వారిఅనుమతినినిరాకరిస్తూకొట్టేసిందని తెలిపారు. ఆ ప్రదేశం ప్రభుత్వ స్థలం కావున అక్కడఎవరికీ ఎలాంటిఅనుమతులు లేవని,ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



# భాకరాపేటలో జగన్మోహన్ రాజుకు ఘన స్వాగతం

వేడుకలు నిర్వహించిన భాకరాపేట తెలుగు తమ్ముళ్లు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ లో భాకరాపేట సర్పంచి ప్రతినిధి తూర్ర ప్రతాప్ నాయుడు ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి,టీడీపి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ నాయుడు, ఆధ్వర్యంలో రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ గా నియమితులై జగన్మోహన్ రాజుకు భాకరాపేటకు విచ్చేసిన సందర్భంగా భాకరాపేట తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు భారీ ఎత్తున బాణా సంచాలు పేలుస్తూ పూల మాలలతో ముంచేశారు అనంతరం భాకరాపేట సర్కిల్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ రాష్ట్ర నాయకులు ఎం రామచంద్ర నాయుడు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# 12 అంశాలతో కళా ఉత్సవ్ పోటీలు : నేటి నుండి పేర్ల నమోదు ప్రారంభం

## విద్యార్థుల్లో కళాత్మక నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యం - కళా ఉత్సవ్ జిల్లా నోడల్ అధికారి మడితాటి నరసింహారెడ్డి వెల్లడి




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో కళాత్మక నైపుణ్యాలను పెంపొందించడంమే లక్ష్యంగా 12 అంశాలతో కళా ఉత్సవ్ 2025 పోటీలను నిర్వహిస్తున్నట్లు కళా ఉత్సవ్ జిల్లా నోడల్ అధికారి మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం డైట్‌లో కళా ఉత్సవ్ 2025 కు సంబంధించి రిజిస్ట్రేషన్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాత్ర సంగీతం, వాయిద్య సంగీతం, నృత్యం, నాటకం, దృశ్యకళలు, సాంప్రదాయ కథ చెప్పడం వంటి విభాగాలలో గాత్ర సంగీతం, వ్యక్తిగత, శాస్త్రీయ సంగీతం, గాత్ర సంగీతం బృందం జానపద/భక్తి/ దేశభక్తి సంగీతం, వాద్య సంగీతం వ్యక్తిగత శాస్త్రీయ రాగయుక్త సంగీతం, వాద్య సంగీతం వ్యక్తిగతశాస్త్రీయతాళం,వాద్యసంగీతంబృందంఆర్కెస్ట్రా (జానపద/ శాస్త్రీయ),నృత్యం వ్యక్తిగత శాస్త్రీయ నృత్యం, నృత్యం బృందం ప్రాంతీయ జానపద/గిరిజన నృత్యం, నాటకం- బృందం - లఘు నాటకం/ పాత్రాభినయం / మూకాభినయం, దృశ్య కళలు ద్విమితీయ డ్రాయింగ్ / పెయింటింగ్, దృశ్య కళలు- త్రిమితీయ- శిల్పకళ, దృశ్య కళలు - ద్విమితీయ, త్రిమితీయ- స్వదేశీ బొమ్మలు ఆటలు), నృత్యం, నాటకం, సంగీతం సమ్మిళితంగా సాంప్రదాయ కథ చెప్పడం వంటి 12 అంశాలలో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలోని 50 మండలాలకు చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న 9, 10, 11, 12 తరగతుల విద్యార్థులు ఈ పోటీలకు అర్హులని ఆయన వివరించారు. పోటీలలో పాల్గొనేవారు రాయచోటి డైట్ నందు వ్యక్తిగతంగా కానీ, 9440246825 నెంబర్ కు వాట్సప్ ద్వారా కానీ, గూగుల్ ఫామ్ ద్వారా కానీ తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు తిరుపతిశ్రీనివాస్,వెంకట సుబ్బారెడ్డి, గిరిబాబు యాదవ్, శివప్రసాద్, కలీముల్లా,మోహన్‌నాయక్,ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన హోంగార్డ్స్‌ను అభినందించిన ఎస్పీ

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పోలీసు విభాగంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్స్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహించిన కానిస్టేబుల్ నియామక పరీక్షల్లో విజయం సాధించిన 5 మందికి సివిల్ పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించగా వారందరిని శుక్రవారంజిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పుష్ప గుచ్చాలు, శాలువాలు, సర్టిఫికెట్లతో ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం ద్వారా ఈ విజయాన్ని సాధించగలిగారని, హోంగార్డ్స్ నుండి కానిస్టేబుల్ స్థాయి సాధించడం తమ తోటి వారికి స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ తెలిపారు. హోంగార్డ్స్‌గా విధులు నిర్వహిస్తూనే చదువు కొనసాగించడం, పరీక్షల కోసం సన్నద్ధం కావడం సులభమైన విషయం కాదని, అయినా కూడా వారు చూపిన ఆత్మవిశ్వాసం,పట్టుదల యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఉద్యోగంలోకి వచ్చిన తర్వాత కూడా అదే ఆదర్శాన్ని కొనసాగిస్తూ, నియమ నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలన్నారు. అలాగే ఈ నేటి పోలీస్ వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం కూడా చాలా కీలకం కావడంతో, అందులో నైపుణ్యం పెంచుకోవాలన్నారు. ఇతర హోం గార్డ్స్ కూడా వారి లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని, నిరంతరంగా



శ్రమించి విజయాన్ని సాధించాలన్నారు. ప్రతి ఒక్కరూ టెక్నాలజీ పరంగాసి.సి.కెమెరాలపర్యవేక్షణ,డ్రోన్స్‌ఆపరేట్‌చేయడం, సి.సి.టి. ఎన్.ఎస్.కంప్యూటర్‌స్కిల్స్, సి.డి.ఆర్.అనాలసీస్ మొదలైన టెక్నాలజీ తెలిసి ఉండాలని, శిక్షణా కేంద్రాలలో కొత్తగా వచ్చిన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అన్నిటిలో మెరుగ్గా రాణించి రోల్ మోడల్‌గానిలవాలనిఆకాంక్షించారు. ఉద్యోగాలుసాధించిన, బి.సంజీవ్, సి.గంగాధర్, బి.విజయకుమార్ నాయక్, టి.యం. ఖాజాపీర్, యం.నరసింహులు ఈ 5 మంది అభ్యర్థులు, తమకు కానిస్టేబుల్ ఉద్యోగాలు రావడంలో అభినందించిన జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి , ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసులు. రిజర్వ్ ఇన్స్పెక్టర్ పెద్దయ్య పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఉద్యోగుల సమస్యలను ప్రాధాన్యతగా పరిగణించి పరిష్కరిస్తాం - ఉద్యోగుల గ్రీవెన్స్ డేలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతగా పరిగణించి పరిష్కరించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన ఉద్యోగుల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ డిఆర్ఓ మధుసూదన్ రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెలా మూడవ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే ను నిర్వహించి, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యోగులు తమ బాధ్యతలను గుర్తించి మరింత సమర్థవంతంగా పనులు చేయాలని ఆయన ఆదేశించారు. వేతనాల చెల్లింపు, బదిలీలకు సంబంధించిన అర్జీలే ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు. అన్ని సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత శాఖాధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని, ప్రభుత్వం వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. విభిన్న సమస్యలకు పరిష్కార చర్యలు : వివిధ మండలాల నుండి ఐదుగురు విఆర్ఓ లు డిప్యూటేషన్ నిమిత్తం దరఖాస్తు చేయగా కలెక్టర్ అంగీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిఆర్ఓ కు ఆదేశాలు జారీ చేశారు. వివిధ కారణాలతో సస్పెండ్ అయిన నలుగురు ఉద్యోగులను రీ-ఇన్షియేషన్ చేసేందుకు ఫైల్ సర్క్యులేట్ చేయాలని డిఆర్ఓను ఆదేశించారు. పిటీఎం మండలంలో తాసిల్దారు విఆర్ఓగా విధుల్లో



చేర్చుకోవడం లేదని బాధితుడు దరఖాస్తు సమర్పించగా, వెంటనే విధుల్లో చేర్చుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. విఆర్ఓ మంజునాథ్ 2016లో పరీక్షల నిమిత్తం సెలవుపై వెళ్ళినందున ఆ సెలవును రెగ్యులరైజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్ఓను ఆదేశించారు. డిజిటల్ అసిస్టెంట్ గోపాల్‌నాయక్‌కె.వి.పల్లి మండలం నుండి పీలేరు ప్రాంత సమీపంలో మార్పు చేయాలని దరఖాస్తు చేయగా, తగు చర్యలు తీసుకొని మార్పు చేయాలని డిపిఓను కలెక్టర్ ఆదేశించారు. ఉద్యోగులు సమర్థవంతంగా పని చేస్తేనే పరిపాలన బలోపేతం అవుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత మెరుగైన రీతిలో చేరుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కలెక్టర్ పునరుద్ఘాటిం చారు. ఇంకా ఈ కార్యక్రమంలో 20 మంది ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించి ఉద్యోగులకు భరోసా కల్పించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ఎన్ఏఆర్ఎల్ పరిశ్రమను సందర్శించిన మిట్స్ యూనివర్సిటీ విద్యార్థులు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్,మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో బి.టెక్ రెండవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) చదువుతున్న విద్యార్థులు తిరుపతిలోని నేషనల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ లాబొరేటరీ (ఎన్ఏఆర్ఎల్) సందర్శించారు. పారిశ్రామిక సందర్శనలో భాగంగా శుక్రవారం ఈ సంస్థను సందర్శించారు. ఇందులో భాగంగా వాతావరణ శాస్త్రాలు,ఉపగ్రహ కమ్యూనికేషన్,వాతావరణ అంచనా అంతరిక్ష సాంకేతిక అనువర్తనాల్లో అత్యాధునిక పరిశోధనలపై విద్యార్థులకు విలువైన అంతర్దృష్టులను అక్కడ విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ పారిశ్రామిక బహిర్గతం విద్యార్థులకు సైద్ధాంతిక అభ్యాసం మరియు ఆచరణాత్మక అనువర్తనాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి వీలు కల్పించింది,వాతావరణ పరిశోధన అంతరిక్ష అధ్యయనాలలో ఉపయోగించే అధునాతన సాంకేతికతల గురించి లోతైన అవగాహనను వారికి అందించిందని,ఈ సందర్శనలో పాల్గొన్న అధ్యాపక బృందం ఎం.శ్రీలక్ష్మి ప్రీతి మరియు గౌతంలు అన్నారు.విద్యార్థులను పరిశోధన, ఆవిష్కరణ సైన్స్ మరియు టెక్నాలజీలో భవిష్యత్తు కెరీర్‌లకు సిద్ధం చేసేలా తీర్చుటకు ఇది ఒక మంచి అవకాశమన్నారు.

# విద్యార్థులు మృతి చెందడం బాధాకరం

## ఎంపీ మేడా



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో గురువారం ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఎం.పీ రాజ్యసభ సభ్యులు తిరుపతి పార్లమెంట్ పరిధి పరిశీలకులు మేడా రఘునాథ రెడ్డి రాజంపేట మండల పరిధిలోని బాలరాజుపల్లిలో చెయ్యేరునదిలో 8 మంది విద్యార్థులు ఈతకు వెళ్లగా, ముగ్గురు ఇసుక ఊబిలో చిక్కుకుని మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు ఎం.పీ మేడా రఘునాథ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మృతి చెందిన ఒక కుటుంబానికి 50,000/- రూపాయలు నా వంతు సహాయంగా అందిస్తున్నాను, ప్రస్తుతం భారీ వర్షాలతో చెరువులు, కాలువలు, నదులు, జలాశయాలు ఉప్పొంగి ప్రవహిస్తున్న క్రమంలో.. చిన్నారులు, విద్యార్థులు, యువత మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరుతూ, విద్యార్థులు, ప్రభుత్వం అనుమతిస్తే రాజంపేట నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలలో ప్రభుత్వ భూమి లో ఈత నేర్చుకోవడానికి ఎంపీ నిధులతో లేదా సొంత నిధులతో స్విమ్మింగ్ పుల్ (ఈత కొలను) నిర్మిస్తానని, యువత.. సరదా, ఆకతాయిగా చేసే చర్యలు తల్లిదండ్రులకు తీరని కడుపు కోతను మిగులుస్తాయని రాజ్యసభ యం.పి మేడా రఘునాథ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు కంటి పరీక్షలు

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** సంబేపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు .విద్యార్థులు మొబైల్ ఫోన్ ఎక్కువగా చూడడం వలన ఎక్కువమందికికంటిచూపుసమస్యలు తలెత్తుతున్నాయికంటి చూపు లోపిస్తుండ దంతో తరగతిగదిలోవిద్యార్థులుచదువు పట్లపూర్తిగా ఏకాగ్రతచూపించలేక పోతు న్నారు. కంటి చూపు లోపించిన విద్యా ర్థులను గుర్తించి వారికికంటి అద్దాలను అందజేసి వారి విద్యా అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించే దిశగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ చేస్తున్న కృషిని ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్‌శ్రీదిలీప్ కుమార్ అభినందించారు. కంటి పరీక్షలు నిర్వహించి కంటి చూపు సమస్యఉన్న విద్యార్థులను గుర్తించారు. కంటి చూపుసమస్యఉన్న విద్యార్థులకు కొద్ది రోజులకు ఉచితంగా అద్దాలు అందజేస్తార న్నారు. విద్యార్థులు, ఉపాధ్యా యులు తల్లిదండ్రులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.







సూర్య
www.suryaa.com
శనివారం
23 ఆగస్టు 2025

# ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం

– మహిళలకు వాయినాలు అందజేసిన డాక్టర్ స్వాతి చక్రపాణి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నీరుగట్టువారిపల్లె ధాత్రి ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు డాక్టర్ స్వాతి చక్రపాణి నివాసంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ వ్రతానికి మహిళలు, ఆనంద నిలయం వృద్ధులు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగాడాక్టర్‌స్వాతిచక్రపాణిమాట్లాడుతూ శ్రావణమాస శుక్రవారాలలో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. వరలక్ష్మి వ్రతం నిర్వహించిన వారికి అందులో పాల్గొన్న వారికి అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ధాత్రిఫౌండేషన్‌ద్వారాఅనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా ఆనంద నిలయం ఏర్పాటు చేసి అలసిన వృద్ధ జీవితాలలో ఆనందాన్ని నింపుతున్నడాక్టర్ స్వాతి చక్రపాణి సేవలు అమోఘమని కొనియాడారు. సేవా కార్యక్రమాలతోపాటుపర్వదినాలనునిర్వహిస్తూమన సంస్కృతి,సాంప్రదాయాలనుకొనసాగిస్తూఆదర్శంగానిలుస్తున్నారన్నారు. ఆవరమహాలక్ష్మి కృపాకటాక్షాలతో ధాత్రి ఫౌండేషన్ సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ వ్రతానికి హాజరైన మహిళలకు వాయినాలు అందజేశారు.

# మదనపల్లెలో ఏసిబి ముమ్మర సోదాలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లెపట్టణంలో శుక్రవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. కర్నూలు జాయింట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసులో ఏఓగా పనిచేస్తున్న మూడే బాలు నాయక్ ఆదాయానికి మించి ఆస్థులు కలిగి ఉన్నాడన్న కేసులో పట్టుబడ్డాడు. దీంతో ఏసిబిఅడిషనల్‌ఎస్పీవిజయకుమారిఆదేశాలమేరకు మదనపల్లె కురవంకలోని రవీంద్రనగరులో ఉన్న బాలునాయక్ కుమారుడు శ్రీకాంత్ నాయక్ ఇంట్లో అదే విధంగా రామారావు కాలనీలో ఉన్న వియ్యంకుడు వాలేనాయక్ ఇంట్లో ఏసీబీ సిఐ హమీద్‌ఖాన్ సిబ్బంది సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూఉన్నతాధికారులఆదేశాలమేరకుమదనపల్లెలోరెండు చోట్ల,రాయచోటి,తిరుపతి,కర్నూల్‌ప్రాంతాల్లోఏకకాలంలోసోదాలుచేపట్టామన్నారు. మదనపల్లెలోమాకులభించిన కొన్నికీలక డాక్యుమెంట్లనుస్వాధీనంచేసుకున్నా మని తెలిపారు. తుదివివరాలనుఉన్నతస్థాయిఅధికారులువెల్లడిస్తారని తెలిపారు.

# వెలుగు సంస్థలో ఘనంగా సినీనటుడు చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

– వృద్ధులు,దివ్యాంగులకు అల్పాహారం వితరణ

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల,వృద్ధాశ్రమానికి మెగాస్టార్ చిరంజీవి అభిమాని రాయల్ బుక్ సెంటర్ యజమాని సుధాకర్,తంబళ్లపల్లి,మదనపల్లి ఉమ్మడి చిత్తూరు జిల్లా చిరంజీవి ప్రజాసేవా సమితి సిబ్బంది,అభిమాన సంఘ సభ్యులు విచ్చేసి దివ్యాంగులను,వృద్దులను ప్రేమతో పలకరించి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయగా అందరు చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగులకు,వృద్దులకు ఉదయం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా చిరంజీవి ప్రజాసేవా సమితి సభ్యులకు వెలుగు సెక్రటరీ యం. ఉదయ మోహన్ రెడ్డి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యాక్రమంలో వెలుగు సెక్రటరీ యం. ఉదయ మోహన్ రెడ్డి,వెలుగు వెంకటేష్,ప్రిన్సిపాల్ లీనా కుమారి,వార్డెన్ స్వీటీ,సిబ్బంది,చిన్నారులు,వృద్ధ మహిళలు పాల్గొన్నారు.



# మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో వ్యక్తిత్వ వికాస సెషన్

– రిసోర్స్ పర్సన్‌గా వైజ్‌ఫోర్స్ మిషన్ వ్యవస్థాపకుడు థామస్ జాన్ రోజ్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్),డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు యూనివర్సిటీలోని మొదటి సంవత్సరము బి. టెక్ చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం వ్యక్తిత్వ వికాస సెషన్‌ను నిర్వహించారు. దీనికి వైజ్‌ఫోర్స్ మిషన్ శిక్షకుడు మరియు వ్యవస్థాపకుడు థామస్ జాన్ రోజ్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఇందులో భాగంగా థామస్ జాన్ రోజ్ ఆత్మవిశ్వాసం,సానుకూల ఆలోచన ప్రభావ వంతమైన కమ్యూనికేషన్‌నుమిళితం చేసే బలమైన వ్యక్తిత్వాన్ని నిర్మించడం యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులను ప్రేరేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం అనేది బాహ్య ప్రదర్శన గురించి మాత్రమే కాకుండా, అంతర్గత విలువలు,క్రమశిక్షణ మరియు నిరంతర అభ్యాసం గురించి కూడా ఆయన అన్నారు. ఈ సెషనులో ఆయన భయాన్ని అధిగ మించడం,కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపర చడం,సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం వృద్ధి–ఆధారిత మనస్తత్వాన్ని కొనసాగించడంపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, అంకితభావంతో పనిచేయాలని వ్యక్తిగత వృత్తి జీవితంలో సవాళ్లను ఎదుర్కొనేందుకు స్థితిస్థాపకతను పెంపొందించు కోవాలని కూడా ఆయన వారిని ప్రోత్సహించారు. ఈ సెషన్ చాలా ఇంటరాక్టివ్‌గా ఉంది,విద్యార్థులు చురుకుగా పాల్గొని పోటీ ప్రపంచంలో విజయం కోసం వారి వ్యక్తిత్వాలను రూపొందించడంలో ఆచరణాత్మక అంతర్దృష్టులను పొందారు. ఈ కార్యక్రమంలో కో–ఆర్డినేటర్ యు. విజయ లక్ష్మి,ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ సమీనా మొదలైన వారు పాల్గొన్నారు.



# వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

**రామాపురం మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలనిరామాపురం ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 తేదీ వినాయక చవితి సందర్భంగా మండల వ్యాప్తంగా ఉత్సవ కమిటీ సభ్యులు వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండ పాల వద్ద శాంతి భద్రతలకు విఘాతం కలి గిం చకుండా కమిటీ సభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. మండపాల వద్ద రాజకీయ పార్టీల పాటలకు అనుమతి లేదని భక్తి పాటలకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు త్వరగా అనుమతులు తీసుకొని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నిమజ్జనం చేపట్టే ప్రాంతాలు తేదీలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి శాంతియుతంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు.



ఎస్ఐ సుధాకర్ రెడ్డి

# ఘనంగా పద్మ విభూషణ్ , డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

జనసేన పార్టీ కార్యాలయం భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు




**చిట్వేలి మేజర్‌న్యూస్ :** బ్లడ్ బ్యాంక్ ఐ బ్యాంక్ అధినేత ప్రజల అభిమాన నటుడుపేదలపెన్నిధిడాక్టర్‌మెగాస్టార్‌చిరంజీవి,జన్మదినవేడుకలు అంబరాన్నంటాయి. శుక్రవారం, స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో అభిమానులు భారీ కేకును కట్ చేసి చిరంజీవికి శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా జనసేన నాయకులు మాదాసు నరసింహ, మాట్లాడుతూ స్వయం కృషితో అంచెలంచెలుగా ఎదిగి సినీ అభిమానుల హృదయాలలో చిరంజీవిగా చిరస్థానాన్ని పదిల పరచుకోవడమే కాకుండా, సినిమా, దాతృత్వంలో ఆయన ప్రయాణం లక్షల మందికి స్ఫూర్తినిచ్చిందన్నారు. సేవ, అంకితభావంతో ఇంకా ఎందరో జీవితాలను ప్రభావితం చేయాలని కోరుకుంటున్నానని , నిండు నూరేళ్లు ఆరోగ్యం,ఆనందాలతోఉండాలనిఆకాంక్షిస్తున్నట్లుతెలిపారు. ఆయన చిరంజీవిగానిండునూరేళ్లనేత్రదానంరక్తదానంచేస్తూఅందరి మనసుల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారనిఈసందర్భంగాఆయనవెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుపాకుల పెంచలయ్య, షేక్ రియాజ్ , మద్దూరి మన్మధ ,సుభాష్ చంద్రబోస్, పురం గోపాల్ సువారపు నాగేశ్వర ,రోళ్ల మోహన్ ,ఎర్రజన్న గారి చలపతి ,పోలిశెట్టి సురేష్ బాబు, కౌలిష్ సువారపు హరి ప్రసాద్, దాది రామచంద్ర ,గంధం శెట్టి వెంకటేష్, మాదినేని రాజా, పిడుగు సురేష్ ,తోట శీను నార కట్ల పెంచలయ్య, తుపాకుల బాలు, తుపాకుల రవి ,పెద్ద ఎత్తున మెగా అభిమానులు, జనసేన, పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

# మదనపల్లె పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చొరవ చూపండి

– సబ్ కలెక్టర్ కార్యాలయపు ఏఓకు బీవైఎస్ వినతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని శుక్రవారం బహుజన యువసేన బీవైఎస్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన్ యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ జిల్లా హెూదా కలిగినమదనపల్లిరోడ్లమీదప్రజలు,మరీ ముఖ్యంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు ప్రయాణించాలన్న కనీసం నడుచుకొని వెళ్లాలన్న భయపడే పరిస్థితి నెలకొనడానికి ముఖ్య కారణం సంబంధిత అధికారులేన న్నారు. సమస్య పరిష్కారం కొరకు విద్యుత్,ఆర్ అండ్ బి మరియు మున్సిపల్ అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, మదనపల్లి చుట్టుపక్కన ఉన్న చిన్న పట్టణాలైనా వాయల్పాడు, అంగళ్లు,తంబళ్లపల్లి వంటి ఊర్లలోనే అధికారులు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటుంటే, రోజు అధికారులు ప్రయాణిస్తూ, చూస్తున్న మదనపల్లిలో మాత్రం అధికారులు ట్రాఫిక్‌సమస్య పరిష్కారానికిచర్యలు తీసుకోకపోవ డం చాలా బాధాకరమన్నారు. కనీసం ప్రజలు నడుచుకొని వెళ్లడానికి ఉన్న రెండు మూడు ఫుట్ పాతులు మీద చిరు వ్యాపారస్తులు వ్యాపారాలు నిర్వహించడంతో నడవడానికి ఇబ్బంది పడుతూ రోడ్డుమీద నడవడంతో ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా ట్రాఫిక్ నియంత్రణ కొరకు సిటిఎం రోడ్డు నందు కలిగిన చెట్లను తొలగించారని,అనంతరం జరగాల్సిన ప్రక్రియ జరగకపోవడంతో అదే సిటిఎం రోడ్లలో టూ వీలర్లు,చిన్నచిన్న బండ్లను నిలిపి ట్రాఫిక్ సమస్య చేస్తున్నవారు,ఇప్పుడు పెద్ద పెద్ద కార్లు,ట్రాక్టర్లు వంటి వాహనాలు నిలుపుతూ పెద్దఎత్తున ట్రాఫిక్ సమస్యను సృష్టి సృష్టిస్తున్నారన్నారు. కనీసం ఇప్పుడైనా అధికారులు స్పందించి రోడ్లకు అడ్డంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను, అర్ అండ్ బి స్థలాల్లో ఉన్న ఆక్రమణలను,మున్సిపల్‌కాలువపైఉన్న ఆక్రమణలను తొలగించి,ఫుట్ పాతులపై ఉన్న వ్యాపారాలను తొలగించి వేరే చోట వ్యాపారాలు నిర్వహించేలాగా చర్యలు తీసుకొని మదనపల్లిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలనిపునీత్‌విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలోబహుజన యువసేన నాయకులు హరికృష్ణ, జిలాని,శశికుమార్,వినయ్, నవీన్, నాగే ంద్ర, భాను,బ్రహ్మ,ఆరిఫ్,బాలకృష్ణ,సంతోష్, హరీష్, శ్రీనివాసులు,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు



## రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు

**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణం యల్లటూరు జనసేన భవన్‌లో శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన రాజం పేట పార్లమెంట్ అధ్యక్షుడు యల్లటూరు శ్రీనివాస రాజు కేక్ కట్ చేసినారు. అనంతరం యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగి సినీ అభిమానుల హృదయా లలో చిరంజీవిగా చిరస్థానాన్ని పదిల పరచు కోవడమే కాకుండా, సినిమా, దాతృత్వంలో ఆయన ప్రయాణం లక్షల మందికి స్ఫూర్తినిచ్చిం దన్నారు. సేవ, అంకితభావంతో ఇంకా ఎందరో జీవితాలనుప్రభావితంచేయాలని కోరుకుంటు న్నానని , నిండు నూరేళ్లు ఆరోగ్యం, ఆనందాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. యల్లటూరు శ్రీనివాస రాజు ఆదేశాలతో రాజంపేట ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగు లందరికీ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్‌నాగేశ్వరరాజు, సి.ఎస్.ఆర్.ఎం. వో డాక్టర్ అనిల్ , ఏ.వో భూమి రెడ్డి సహ కారంతో మెగా అభిమానులు, జనసేన పార్టీ శ్రేణులు బ్రెడ్లు, పండ్లు, జ్యూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మెగా అభిమానులు, జనసేన పార్టీ శ్రేణులు, పుర ప్రజలు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలి : ఎస్సై నరసింహుడు



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలో వినాయక చవితి సందర్భంగా శుక్రవారం ఎస్సై నరసింహుడు హిందూ ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విఘ్నాలు తొలగడానికి ఆటంకాలు జరగకుండా పనులు జరగాలన్న ఉద్దేశంతో నిర్వహించే వినాయక చవితి ఉత్సవా లను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఉత్సవకమిటీలు ఏర్పాటు చేసుకోవాలని బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రతీ ఒక్కరు ఉత్సవాలకు ముందుగా పోలీసుశాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హిందూ, ముస్లింసంఘాల పెద్దలు, పాల్గొన్నారు. అనంతరం మహిళా పోలీసులతో ఎస్సై నరసింహుడు సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాలకు అనుమతులు తప్పనిసరి అని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రత్యేకంగా ganeshutsav.net అనే వెబ్సైట్ను ప్రారంభించిందని, మండపాల నిర్వాహకులు ఈ వెబ్సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్లో అనుమతులు పొందవచ్చుని, అనుమతులు పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, సంబంధిత పోలీస్ అధికారి మండప స్థలాన్ని తనిఖీ చేసి, నిబంధనల ప్రకారం ఉంటే క్యూఆర్ కోడ్తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని ఎన్ఓసి జారీ చేస్తారని, బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు మాత్రమే ఈ అనుమతులు తప్పనిసరి అని, ఈ ఆన్‌లైన్ వ్యవస్థ ఉత్సవాలనుసురక్షితంగా, పారదర్శకంగా నిర్వహించడానికి ఉద్దేశించబడిందని అన్నారు. మండ పాలు ఏర్పాటు చేసి వేడుకలు జరుపుకునే నిర్వాహకులు తప్పనిసరిగాముందస్తుగా పోలీస్ స్టేషన్లో అనుమతి పొందాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలకుండా రహదారుల్లో నడిరోడ్లపై విగ్రహాలు ఉంచరాదని మండపాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ అంతరాయంకలగకుండాజాగ్రత్తలు పాటించాలని, గ్రామాల్లో వినాయక మండపాల వద్ద అస్లీల నృత్యాలు శబ్ద కాలుష్యం చేరాదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై నరసింహుడు తెలిపారు.

# బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో విశ్వం కళాశాలలో రక్తదాన శిబిరం




## – స్వచ్ఛంధంగా పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు

**కురబలకోట, మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపం లోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బ్రహ్మకుమారీస్ సమాజ సేవా విభాగం ఆధ్వర్యం లో శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎం.బి.ఏ,ఎం.సీ.ఏ మరియు బి.టెక్ సెకండ్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రక్తదానం వలన మనం ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, అన్ని దానాలలోకెల్లా రక్తదానం అనేది ప్రత్యేకమైందని మరియు విలువైందని డీన్ పబ్లిక్ రిలేషన్స్ పూజారి అంజప్ప తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ రక్తదానం వలన మనం ఎంతో మందికి జీవితాన్ని ఇవ్వచ్చని, రక్తదాన విశిష్టత సమాజంలో ఎంతో ఉందని, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ద్వారా కాలేజీ స్థాయి నుండి ప్రపంచస్థాయి వరకు సమాజ సేవ రోడ్డు ప్రమాదాలలో, ఇంకా ఆసుపత్రుల్లో ప్రణాపాయంలో ఉన్న వారికి రక్త దానం ఇస్తున్నామని తెలిపారు. విశ్వం గ్రూప్స్ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో రక్తదాన శిబిరం సంవత్సరంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తామని దీని ద్వారా అనారోగ్యంతో ఉన్నవారికి మరియు ప్రమాదంలో గాయాలైన సామాన్య ప్రజలకు జీవితాన్ని ఇవ్వొచ్చని తెలిపారు. అదే విధంగా విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనడంప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ మిస్టర్ హర్షద్ అలీ డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఎల్ తిమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టిఎస్ గౌస్ బాషా, అన్ని విభాగాల డీన్స్ మరియు హెచ్.ఓ.డీస్, అధ్యాపకులు, ఎం.బి. ఏ,ఎం.సీ.ఏ మరియు బి.టెక్ సెకండ్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.



# హెచ్ఐవిపై విద్యార్థుల్లో అవగాహన



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అన్నమయ్య వారు మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ సంయుక్తంగా హెచ్ఐవి పై అవగాహన జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు మండల, డివిజనల్ స్థాయిల్లో ఎంపికైన జూనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు రాయచోటి గవర్నమెంట్ జూనియర్ ఇంటర్ గర్ల్స్ కాలేజీ లో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి అడిషనల్ డి.ఎం.హెచ్.వో. డాక్టర్ రమేష్ బాబు , డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ డాక్టర్ రవి , జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వి. భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగానిర్వహించ బడుతుందని, జనాభాలో హెచ్ఐవి మరియు సుఖవ్యాధుల పై అవగాహన కల్పించడం, సురక్షిత పద్ధతులు పాటించడం, హెచ్ఐవి పాజిటివ్ వారిపట్ల వివక్షను తగ్గించడం, మరియు విద్యార్థుల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడంప్రధాన లక్ష్యమని తెలియజేశారు. అలాగే ఎక్కువ మంది హెచ్ఐవి పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించడమేఈక్విజ్ ఉద్దేశమని వివరించారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయి పోటీలలో హాజరు కావలసి ఉంటుందని తెలిపారు.

క్విజ్ విజేతలు: రాయచోటి జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రథమ బహుమతి ప్రతిభ సాధించారు. మదనపల్లె కృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కాలేజ్ రెండవ బహుమతి, రాయచోటి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్ తృతీయ బహుమతి లభించింది. విజేతలందరికీ జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో క్యాష్ ప్రైజ్‌లు వారి స్వంత బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడతాయి. ఈ కార్యక్రమంలో పిసిఎస్‌యు ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ స్వాతి వారి సిబ్బంది, అలాగే లింక్ వర్కర్ అల్లవల్లి వారి బృందం పాల్గొని విజయవంతం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వీల్ ఛైర్ అందజేత

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం డాక్టర్ ఉషారాణి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు రాయచోటి పట్టణంలోని కె. రామాపురంలో ఉండే జర్నలిస్ట్ సుభాష్ చంద్రబోస్‌కు యాక్సిడెంట్ జరిగి మంచపైన వున్నాడు అతనికి వీల్ ఛైర్ అవసరముందని తెలిసిన వెంటనే అతనికి కృష్ణ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ ఉషారాణి, డాక్టర్ మహేశ్వర రాజు ఆర్థిక సహాయంతోవీల్‌ఛైర్‌అందజేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాతలు కృష్ణా హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ ఉషారాణి,డాక్టర్ మహేశ్వర్ రాజు మాట్లాడుతు జర్నలిస్ట్ సుభాష్ చంద్రబోస్ కు యాక్సిడెంట్ అయి అతనికి వీల్ ఛైర్ అవసరం ఉందని మాకు తెలిసిన వెంటనే మావంతుగా మేము అతనికి వీల్ ఛైర్ ఇవ్వడం జరిగిందని అలాగే వైద్యపరంగాఅతనికిమావంతుగామేముసహాయపడగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఛైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు జర్నలిస్టులు రాజమోహన్, బసవయ్య పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో మానవతా సంస్థ ముందు వరుసలో ఉంటుంది

## – ఆవిర్భావ దినోత్సవం వేళ ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడి



**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్:** సేవా కార్యక్రమాలలో మానవతా సంస్థ ముందు వరుసలో ఉంటుందని ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. మానవత ఆవిర్భావ వారోత్సవాలనుపురస్కరించుకొనిశుక్రవారంబి.కొత్తకోట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలు నిలిచినవిద్యార్థినీలు అప్ర,పల్లవి,వర్ష,వైష్ణవిలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మానవతా ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వీటిని భవిష్యత్తులో మరింత విస్తృతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ వాసుదేవరావు, మానవతా ప్రతినిధులు యన్.క్రిష్ణారెడ్డి, రామచంద్రా రెడ్డి, వెంకట రెడ్డి పాల్గొన్నారు

# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

**నందలూరు మేజర్‌న్యూస్:** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా నందలూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఈ నెల 12–వ తేదిన మరియు 20–వ తేదీ వరకు మాపప్ రౌండ్ లో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు 12205 మందికి ఆల్బండేజోలు మాత్రలు తినిపించడం జరిగినది. అందులో భాగంగా శుక్రవారం 22 వ తేదీ న జాతీయ నులిపురుగుల కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఇంతియాజ్ నందలూరు లోని అక్షరా స్కూల్, నాగిరెడ్డిపల్లి జిల్లాపరిషత్‌హైస్కూల్, అంగన్వాడీ స్కూల్, మండల ప్రజా పరిషత్ పాఠశాలలు పర్యవేక్షించారు. వారితో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటనారాయణ, ఎమ్ ఎల్‌హెచ్ పి లు ఆరిఫ్, హిమబిందు, సులోచన ఏఎన్ఎమ్ అమృత పాల్గొనిరి.



సూర్య www.suryaa.com
శనివారం 23 ఆగస్టు 2025















# రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్‌చార్జి హోదాలో తొలిసారి రాజంపేటలో అడుగిడిన చమర్తి







# ది లీడర్

(మొదటి పేజీ తరువాయి)

సరైన పదవి అందించారని పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇందుకు టిడిపి అధిష్టానానికి కృతజ్ఞతలు కూడా అభిమానులు తెలియజేశారు. మరి ఒక విద్యావేత్తగా అనేకమంది విద్యార్థులను తయారుచేసి గొప్ప స్థానాల్లో నిలబెట్టిన చమర్తి కుటుంబం నేడు రాజకీయాల్లో కూడా తమ పనితో అంచలంచెలుగా ఎదుగుతూ టిడిపి అధిష్టానానికి అత్యంత నమ్మకదగ్గ నాయకునిగా పేరు తెచ్చుకొని నేడు రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జిగా అనేక ఆటుపోట్లను ఎదుర్కొని, అవమానాలను తట్టుకొని సగౌరవంగా రాజంపేట నియోజకవర్గ గడ్డపై అడుగుపెట్టి ది లీడర్ అంటే ఎవరు నిరూపించారు.

## ఔరా ఇదే మీ అభిమానం..

శుక్రవారం నాడు రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులై రాజంపేట నియోజకవర్గంలో అడుగుపెట్టిన చమర్తి జగన్మోహన్ రాజు కు తెదేపా శ్రేణులు, అభిమానులు,ప్రజలు పలికిన స్వాగతం చూస్తుంటే ఔరా ఇదేమి అభిమానం అని ఆశ్చర్యపోక మానదు. ముందుగా సిద్ధవటం మండలంలోకి అడుగుపెట్టిన చమర్తి అక్కడి నాయకులు ఘన స్వాగతం పలికారు.

ముందుగా ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాజంపేట నియోజకవర్గంలోకి అడుగుపెట్టిన ఆయనకు కనీ విని ఎరుగని రీతిలో మద్దతు లభించడం గమనార్హం. అటుపై సిద్ధవటంలో అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు, టిడిపి నాయకులు రాజా నాయుడు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకగా, పట్టణంలో జనసేన నాయకులు అతికారి కృష్ణ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అటు తర్వాత భాకరాపేటలో సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ ఆధ్వర్యంలో ఏకంగా చమర్తి మీద అభిమానాన్ని దీపావళి రూపంలో చూపించారు. అంటే భారీ ఎత్తున బాణాసంచాలు పేల్చి తమ అభిమాన నాయకునికి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. అటు తర్వాత మాధవరం 1, మాధవరం, ఒంటిమిట్ట లో అయితే క్రేన్ తో గజమాల వేసి ఇటీవల ఉప ఎన్నికల్లో గెలిచిన ఆనందాన్ని కలిపి అక్కడి నాయకులు ప్రజలు స్వాగతం పలికారు. అటు తర్వాత మంటపం పల్లి లో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, నందలూరులో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో, రాజంపేట మండలంలో బోయినపల్లిలో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. చిట్ట చివరగా రాజంపేట పట్టణంలో అడుగుపెట్టి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి తన సత్తా ఏంటో రాజు గారి బలగమేంటో,బలమెంటో భారీ ర్యాలీ ద్వారా చూపించి బుల్లెట్ ఎక్కి మరి కార్యాలయం మీదుగా ఏపీ చంద్రారెడ్డి గార్డెన్ నందు కార్యకర్తల సమావేశం తో అసెంబ్లీ ఇన్చార్జిగా చమర్తి తొలి అడుగు పడింది. మొత్తానికి అడుగడుగునా ఘన స్వాగతం, మంగళ హారతులు,బాణా సంచాలు, కోలాహలం మధ్య నియోజకవర్గంలో చమర్తి ఎంట్రీ అదుర్స్ అనిపించింది.

## గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా ఒంటిమిట్ట

గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా ఒంటిమిట్టను తీర్చిదిద్దుతామని, ఇక్కడి ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని 100కు 100 శాతం నెరవేరుస్తామని, భవిష్యత్తులో ఒంటిమిట్టను గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని, ఇప్పటికే ప్రభుత్వం ఒంటిమిట్టలో అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిందని, తాను ఆ కోదండ రామస్వామి ఆశీస్సులతో టిడిపి అసెంబ్లీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపడుతూ స్వామివారి సన్నిధిలోనే చెబుతున్నా ఒంటిమిట్ట అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎన్ని అవమానాలు ఎదురైనా తగ్గేదేలే

తాను రాజకీయాలకు వచ్చినప్పుడు తనకు ఎన్నో అవమానాలు ఎదురయ్యాయని, చులకనగా చూస్తూ, మాట్లాడడం కూడా జరిగిందని, ఎంతోమంది నాయకులు తన మనస్సు గాయపడేలా మాట్లాడారని అయితే తనకు ఎల్లప్పుడూ అండదండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేష్ నిలిచారని, వారి అండతోనే ఎక్కడ అవమానపడ్డాము అక్కడే నిలబడాలని ఉద్దేశంతో పార్టీకి కష్టపడి పని చేస్తూ, పార్టీ నే ప్రాణం, కార్యకర్తలే కుటుంబ సభ్యులుగా భావించి ముందుకు వెళుతున్నానని, నేడు అసెంబ్లీ ఇన్చార్జిగా బాధితులు స్వీకరించిన ఎప్పటికీ ప్రతి నాయకుడు కార్యకర్త తన కుటుంబ సభ్యుడే అని, తనకు గ్రూపులు కానీ, విభజించే రాజకీయాలు కానీ తెలియవని, పసుపు కండువా కప్పుకున్న ప్రతి కార్యకర్త, తెలుగుదేశం జెండా ఎత్తుకున్న ప్రతి నాయకుడు కి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, తన దగ్గర గ్రూపులు లేవని ఉండేది ఒకటే తెలుగుదేశం గ్రూప్ అని, ఇకపై ఎవరైనా నా కుటుంబ సభ్యులైన తెలుగు తమ్ముళ్లపై నోరు జారితే వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని, అలాగే ప్రతి నాయకునికి కార్యకర్తకు న్యాయం చేస్తానని, రాజంపేట అభివృద్ధికి కృషి చేస్తూ భవిష్యత్తులో రాజంపేట పై తెలుగుదేశం జెండా ఎగరవేసేలా ప్రతి నాయకుడు కార్యకర్త కష్టించి పని చేయాలని, వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఒక కుటుంబ సభ్యునిగా తాను ఉంటానని చమర్తి జగన్మోహన్ రాజు హామీ ఇచ్చారు.అలాగే తన రాజకీయ జీవితంలో ఉన్నతకి సహకరిస్తున్న ప్రతి నాయకుడు, కార్యకర్త, పాత్రికేయులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు కూడా తాను రుణపడి ఉంటానని, తన ఏకైక లక్ష్యం రాజంపేటలో తెలుగుదేశం పార్టీని గెలిపించి పసుపు జెండా ఎగరవేయాలని, అందుకు ఎందాకైనా , ఎవరితోనైనా పోరాడేందుకు తాను సిద్ధమని ఆయన తెలియజేశారు.

## ఉపాధి పనులలో వేగం పెంచండి

ఏపీఓ అంజనప్ప



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్** : తంబళ్లపల్లె మండలంలో ఉపాధి హామీ పనులు ఊపందుకోవాలని ఏపీవో అంజనప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈసీ మహేష్ తో కలిసి క్షేత్ర సహాయకులతో జరిగిన సమీక్షలో మాట్లాడుతూ క్షేత్ర సహాయకులు గ్రామాలలో పర్యటించి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించడానికి వారిలో అవగాహన కల్పించాలని సూచించారు. నీటి పరివాహక ప్రాంతాలతో పాటు రైతుల పొలాల వద్ద నీటి సంరక్షణ పనులు చేపట్టాలని అదేవిధంగా పండ్లతోటల పెంపకం, మొక్కలు పెంపకం పై దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో టెక్నికల్ అసిస్టెంట్లు కీలకపాత్ర పోషించి పనులు వేగవంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో టెక్నికల్ అసిస్టెంట్లు పుష్పకుమారి, సుజాత, బాలగంగాధర్, భూదేవి మండలంలోని క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి

**సుండుపల్లి మేజర్ న్యూస్** : స్వయం ఉపాధి ద్వారా యువత అభివృద్ధి సాధించవచ్చని తెలుగు దేశం పార్టీ సుండు పల్లె మండల అధ్యక్షులు కల్లె రెడ్డెప్ప పేర్కొన్నారు. మండల కేంద్రమైన సుండుపల్లె లో రాజు హోటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులందరు ప్రభుత్వ ఉద్యోగాల వైపు ఎదురుచూడకుండా తమ తమ ప్రాంతాలకనుగుణంగా వ్యాపారాల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు అద్దేపల్లె శివ, అయన కుటుంబ సభ్యులు, తెదపా నాయకులు చంద్రమౌళి, రమణ, ఎల్వి రమణ తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించండి

స్పెషలాఫీసర్ అమర్నాథ్ రెడ్డి



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్** : తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నిరుపేదకు సకాలంలో వైద్య సేవలు అందించాలని స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో పలు తనిఖీలతో సుడిగాలి పర్యటన చేశారు. ఆసుపత్రిలోని దంత వైద్యం, బాలింతల వార్డు, ఎక్స్ రే యూనిట్, ఓ.పి తనిఖీ చేసి రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం కస్తూరిబా గురుకుల పాఠశాలలో ఎంపీడీవో థామస్ రాజా, ఎంఈఓ త్యాగరాజు లతో మధ్యాహ్న భోజనం తనిఖీ తో పాటు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇచ్చే మెనూ తో పాటు క్రమశిక్షణ తో కూడిన విద్య అందించాలన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో జరిగిన సమీక్ష ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి మనసుపెట్టి ఉద్యోగ ధర్మం నిర్వర్తించాలని సున్నితంగా హెచ్చరించారు. గృహ నిర్మాణా లలో నిర్దేశిత లక్ష్యాలను అధిగమించడానికి చొరవ చూపాలని సూచించారు. ఆయన వెంట ఏఈ సుజాత, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది గ్లోరీ, ఎల్టి బాలాజీ, కస్తూరిబా గురుకుల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# చమర్తి జగన్మోహన్ రాజుకు జన నీరాజనం

మాధవరంలో తెలుగు తమ్ముళ్ల కోలాహలం



**సిద్ధవటం మేజర్ న్యూస్** : సిద్ధవటం మండలం మాధవరం1 గ్రామపంచాయతీలో రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు కు మాధవరంలో జననీరాజనం పట్టారు. నియోజవర్గ ఇన్చార్జిగా నియమితులైన తర్వాత మాధవరంకు విచ్చేసిన ఆయనకు తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలుకుతూ మహిళలు ఆరతులు పడుతూ పూల వర్షం కురిపించారు. అనంతరం ఆయనను శలవా తో సత్కరించి జగన్ రాజు జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జి దశరథ రామానాయుడు నియోజవర్గ మైనార్టీ నాయకులు డాక్టర్ వీరభద్రుడు మాధ వరం ముఖ్య నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## సకాలంలో రేషన్ సరుకులు పంపిణీ చేయండి



**తంబళ్లపల్లె మేజర్న్యూస్** : స్టోర్ డీలర్లు లబ్ధిదారులకు సకాలంలో బియ్యం, నిత్యావసరాల పంపిణీలో అలసత్వం వహించరాదని తాసీల్దారు శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం జరిగిన స్టోర్ డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ తొలుత వృద్ధులకు, దివ్యాంగులకు వారి ఇండ్లకు పంపిణీ చేయాలనిసూచించారు. అనంతరం తంబళ్లపల్లె లోని పలు చౌక దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి సకాలంలో డీడీలుచెల్లించిపంపిణీకిసహకరించాలనిరేషన్పంపిణీలోఎలాంటి అవకతవ కలు సహించేది లేదని సూచనలు చేశారు. ఈసమావేశంలో డిటి నవీన్, అర్. ఐముద్దుకృష్ణ,వీఆర్వోలునాగరాజు,వెంకటరమణ,స్టోర్డీలర్లు పాల్గొన్నారు.

## తప్పుడు పత్రాలు సృష్టించి మా ఆస్తిని కాజేసేందుకు కుట్రలు

– అధికారులు చొరవ చూపి మా భూమిని కాపాడాలి – న్యాయం చేయాలని బాధితుడు బావాజాన్ విజ్ఞప్తి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : మాపూర్వీకులనుండి సంక్రమించిన ఆస్తిని తప్పుడు పత్రాలు సృష్టించి కాజేయాలని చూస్తున్నారని ,రెవిన్యూ అధికారులు చొరవ చూపి తమ ఆస్తిని కాపాడాలని బాధితుడు బావాజాన్ కుటుంబ సభ్యులు అధికారులను కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మా తాత తరిగొండ మస్తాన్ సాహెబ్ పేరుతో కురబలకోట మండలం మట్లివారిపల్లి పంచాయతీలో సర్వే నంబర్ 1328/2లో 5.18 ఎకరాల డీకేటీ పొలం ఉందని,నేటికీ ఆ పొలం



మా తాత పేరుతోనే ఉందని వన్ బి,అడంగల్ నందు సైతం మా తాత పేరుతోనే పొలం ఉందని బావాజాన్ తెలిపారు. మా తాతకు మా నాన్న జాఫర్ వల్లి కుమారుడు కాగా ఆయనకు మేము నలుగురు కుమారులు రహంతుల్లా,చాంద్ బాషా, బావాజాన్,ఆమీన్ పీరలు ఉన్నామని తెలిపారు. ఈ భూమిపైన మా నాన్న చెల్లెలు సైతం భాగం కావాలంటూ కోర్టులో కేసు వేసిందని తెలిపారు. అయితే ఈ భూమి తమదంటూ కొంత మంది అక్రమంగా ప్రవేశించి,తమతో గొడవకు దిగి దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు మా భూమిని పరిశీలించి ,కబ్జాదారుల నుండి రక్షణ కల్పించి,మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు..

## ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

– ఎంపీడీవో శ్రీధర్ రావు స్పష్టం

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్** : మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు పెద్దమండ్యం మండల అభివృద్ధి అధికారి శ్రీధర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పెద్దమండ్యంలో ఎంపీడీవో ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తాగునీటి కొళాయిలనుఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించామన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మురుగునీటి కాలువల నిర్మాణం,మంచినీటి కొళాయిల ఏర్పాటు,వీధిదీపాలుఏర్పాటుతదితరకార్యక్రమాలుచేపట్టడం జరిగిందన్నారు .ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, తద్వారా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.



## ఓట్ల తొలగింపుతో భారత ఎన్నికల సంఘం ప్రతిష్టకు మసక

అపోహలు తొలగించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉంది – కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్** : బిజెపి ఓట్లు తొలగింపు విధానంతో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టను మసక బార్చుతోందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ఇప్ప టికే ఓట్లు తొలగింపు,కొత్తఓట్లను పెద్దమొత్తంలో చేర్చడంపైన ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషనుపై ఉందన్నారు. దీనిపై ప్రజల్లో సంపూర్ణ అవగాహన వస్తేనే ఓటర్ల జాబితా అక్రమాలకు అడ్డుకట్టు పడు తుందనిఅభిప్రాయపడ్డారు. ఓటు హక్కును నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిపై దేశవ్యాప్తంగా



ప్రజల్లో అనూహ్య స్పందన వస్తోందని,దీనిపై కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రజలను క్షేత్రస్థాయిలో కలుసుకుంటూ క్రిందిస్థాయి నుండి జాగృతం చేసే దిశగా చేపట్టిన కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం కలిగించాయని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం వల్లనే ప్రజాస్వామ్యంలో ఎన్నికలపై నానాటికి అపోహలు పెరుగుతున్నా యని తెలిపారు. భారత రాజ్యాంగంలో కీలకమైన ఎన్నికల వ్యవస్థ పరిధిలో ఓటర్ల జాబితా లోపా లను రాహుల్ గాంధీ ఓటు దోపిడీపై వివరణా త్మకంగా ప్రజల ముందు ఉంచారని వివరించారు. ఇలాంటి చర్యలతో శాసనసభ,పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు చోరీకి గురవుతున్నాయని,కావున ఓట్లు చోరీ కాకుండా అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంలో ఓటర్ అధికార్ యాత్ర చేపట్టిన లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రజలు మద్దతునివ్వాలని కోరారు.

# చేనేతలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

– చేతి,మరమగ్గాలకు విద్యుత్ రాయితీ అమలు చేయాలి – కురబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దండు రామాంజులు డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి సిల్క్ టౌన్ నీరుగుట్టువారి పల్లె చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కురబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దండు రామాంజులు డిమాండ్ చేశారు.శు క్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా కూటమి ప్రభుత్వం,చంద్రబాబు బాబు నాయుడు నేతన్న కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్,పవర్ లూమ్స్ మగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి అందజేయాలని కొరారు.అయితే ఎన్నికలహామీ అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నేతన్నకు



మొండి చేయి చుపిందన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమల్లోకి వచ్చి 14 నెలలు అవుతున్న రాయితీలు అమలు కాలేదన్నారు.ప్రతి చేనేత కార్మికడికి ఏడాదికి రూ.48 వేలు ఆర్థిక సహాయం చేస్తామని ఇచ్చిన మాట నిలుపుకొని సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులకు జీఎస్టీని మినహాయించి అ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని పేర్కొన్నారు.అలాగే చేనేత ముడి సరుకు ధరలు తగ్గించి,విక్రయించే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు.చేనేత కార్మికులు పిల్లలకు విద్య,వైద్యం ,ఇన్సూరెన్స్, పింఛన్,ఇతర మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఐదు లక్షల రూపాయల బంగారు నగలు స్వాధీనం : వ్యక్తి అరెస్టు



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట పిఎస్ క్రైమ్. no: 108/2025 U/sec:305 BNS కేసులో ఈ దినం ఉదయం 11 గంటల అప్పుడు కడప తిరుపతి రోడ్డులోని రెడ్డిపల్లి క్రాస్ వద్ద పుల్లంపేట ఎస్సై సార్ పుల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన పుట్టబోయిన చరణ్ కుమార్ వయసు :26 సంవత్సరాలు అను వ్యక్తిని అరెస్ట్ చేసి అతని నుండి 1)ఒక బంగారం నెక్లెస్.2)ఒక బంగారు చైను మరియు డాలర్. 3)బంగారు బుట్ట కమ్మలు.4)చిన్న బంగారు కమ్మలు.5) బంగారు చెవి చుట్టలు మొత్తం సుమారు 52 గ్రాములు బంగారాన్ని దీని విలువ సుమారు 5 లక్షల రూపాయలు. పంచాయతీ దారుల సమక్షంలో పెంచనామా ద్వారా అరెస్టు చేసిపై బంగారాన్ని స్వాధీనం చేసుకొని ముద్దాయిని రిమాండ్ కు పంపడమైనది.

# రాజంపేటకు తరలిన తేదేపా శ్రేణులు

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాజంపేట శాసనసభ నియో జక వర్గ ఇంచార్జీగా ఎంపికయిన అనంతరం అమరావతి నుంచి మొదటి సారి రాజంపేటకు విచ్చేసిన రాజంపేట పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు కు స్వాగతం పలకడానికి సుండుపల్లె మండలతెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అట్టహాసంగా తరలివెల్లారు. నియోజకవర్గంలోని సిద్దవటం నుంచి రాజంపేట వరకు నిర్వహించిన స్వాగత ర్యాలీ కార్యక్రమాలలో పాల్గొన్నారు.తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కల్లె రెడ్డెప్ప, ప్రసాద్ రాజు, నాయకులు శివరాం నాయుడు,సురేష్ నాయుడు, మస్తాన్ బాబు, మోహన్ బాబు, కిరణ్,శివరామ క్రిష్ణ, రామరాజు, ఎల్వి రమణ, చంద్ర మౌళి, రమణ,లతో పాటు వివిధ గ్రామాల నాయకులు వున్నారు.

# సచివాలయ ఉద్యోగి బలవన్మరణం



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** చేతికొచ్చిన కుమారుడు బలవన్మరణం చేసుకుని విగతజీవిగా మారడంతో ఆ కుటుంబంలో ఆక్రందనలు నింపాయి. వివరాల్లోకి వెళ్తే రాయచోటికి చెందిన ఇమ్రాన్ బాషా తిమ్మసముద్రం గ్రామ సచివాలయంలోఉద్యానసహాయ కుడిగా విధులు నిర్వర్తిస్తు న్నాడు. గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రెండేళ్ల క్రితం సోదరి కూడా మరణిం చడంతో తండ్రి మతిస్థిమితం కోల్పో యాడు. ఇప్పుడు కుమారుడు శవమై కనిపిం చడంతోఆతండ్రిబాధవర్ణణాతీతంగా మారింది. ఆ తండ్రి ఆవేదన స్థానికులను కలిచివేసింది. మంచి ఉద్యోగం.. ప్రశాంతంగా జీవించాల్సిన యువకుడు ఇలా బల వన్మరణానికి పాల్పడటం కుటుంబంలో విషాదాన్ని మిగిల్చింది. వృత్తి పట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన వ్యక్తిని కోల్పోవడం జీర్ణించుకోలే కున్నామని సహోద్యో గులు తమ బాధను వ్యక్తం చేసి, సంతాపాన్ని తెలియ జేశారు.కాగా ఇమ్రాన్ బాషా ఆత్మహత్యకు గల కార ణాలు తెలియాల్సివుంది.